ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL


https://epaper.eyyaltynews.in/

బుధవారం, జులై 15, 2026

## క్రికెట్ లవర్స్‌కు పండగే.. వన్డే, టీ20 వరల్డ్ కప్‌ల ఫార్మాట్ చేంజ్, ఐసీసీ కిర్రాక్ స్కెచ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జులై 15:** క్రికెట్ ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చేందుకు ఐసీసీ ఒక క్రేజీ డెసిషన్ తీసుకుంది. ఎడిన్‌బర్గ్‌ల జరిగిన మీటింగ్‌ల వైడ్, టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌ల రూల్స్, ఫార్మాట్‌ను మస్తు మార్చారు. చిన్న టీమ్‌లకు ఛాన్స్ ఇస్తూ, మ్యాచ్‌లలో మజా పెంచేందుకు ఈ కొత్త ప్లాన్ వేశారు. టీమ్‌లు 14 ఉన్నా, ఇకపై మూడు స్టేజ్‌లు ఉంటాయి. గత 3 టీమ్‌లు 'సూపర్ సిరీస్' ఆడితే అందుకెల్లి ఒకటే టీమ్ మెయిన్ టోర్నీకి వస్తది. తర్వాత 12 టీమ్‌లను రెండు గ్రూపులు చేసి, అందుకెల్లి బెస్ట్ 7 టీమ్‌లతో 'సూపర్ 7' రౌండ్ పెడతారు. అందులో టాప్-4 కి వచ్చినోళ్లే సెమీస్ ఫైట్ చేస్తారు.

చిన్న దేశాల ఆట చూసి ఈసారి 'సూపర్ 8' కాకుండా 'సూపర్ 10' పెట్టారు. 20 టీమ్‌లను 5 గ్రూపులుగా డివైడ్ చేస్తే.. టాప్ 2 టీమ్‌లు సూపర్ 10 కి ఎక్కుతాయి. అందులో ఐదేసి టీంల చొప్పున రెండు



గ్రూపులు ఉన్నాయి. టేబుల్ టాప్ లో ఉన్నోళ్లు డైరెక్ట్ సెమీస్‌కి పోతే, 2,3 ప్లేస్‌ల ఉన్న నాలుగు టీమ్‌లు ఎలిమినేటర్ ఆడి సెమీస్ బెర్తు కొట్టాలి. ఎండ్ వరకు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ పక్కా అన్నమాట!



ఈనెలలోనే 50 నామినేటెడ్ పోస్టుల భర్తీ.. మహేశ్ గౌడ్ కీలక ప్రకటన 2



దేశ చరిత్రలో మరో కీలక ఘట్టం.. తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించనున్న మోడీ 2




అమల్లోకి భారత్-యూకే ట్రేడ్ డీల్.. ఏవి చౌకగా దొరుకుతాయి.. ఏ రంగాలకు అధిక లాభమంటే..! 2



మొగుడిని లేపేసి.. ముక్కలు చేసి.. అడవిల పడేసిన పెళ్లాం..! 3

# ఆగస్టు 3 దాకా 'సర్'..

- పరేషాన్ కాకుర్రి, 12న పక్కా ఫైనల్ లిస్ట్!
- రాజకీయ పార్టీల లొల్లితో డేట్స్ మార్చిన ఎలక్షన్ కమీషన్..
- జర మీ పేరు ఉందో లేదో చూస్కోన్రి భాయ్!




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 15:** మన తెలంగాణల ఓటర్ల జాబితా స్పెషల్ సవరణ ముచ్చటపై కేంద్ర ఎన్నికల సంఘం గట్టి అనౌన్స్‌మెంట్ చేసింది. ఆల్రెడీ జూన్ 25 నుంచే మన బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇండ్ల చుట్టూ తిరుగుకుంటా సర్వే స్టార్ట్ చేసారు కదా.. ఆ సర్వేని ఇప్పుడు ఆగస్టు 3 దాకా పొడిగించారు. దీనికి సంబంధించి సరికొత్త షెడ్యూల్‌ను కూడా రచించిన్రు.

### ఈ ముచ్చట ఎందుకైందంటే..

మన లీడర్లు, రాజకీయ పార్టీలు పోయి ఎలక్షన్ కమిషన్‌తో లొల్లి పెట్టిన్రు. "అరే భై, సర్వే నత్త నడకలో నడుస్తోంది.. కొన్ని ఏరియాల్లో అసలు ఎన్యుమరేషన్ ఫారాలే అందలేదు" అని కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ గ్యాంగ్, అటు బీఆర్ఎస్ లీడర్లు స్టేట్ ఎలక్షన్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డికి మొరపెట్టుకున్నారు. దీంతో సారు వాళ్ళు ఢిల్లీకి రిక్వెస్ట్ పంపితే, ఎలక్షన్ కమీషన్ ఓకే అని డేట్ పెంచేసింది.

### కొత్త టైం టేబుల్ ఇగో గిట్ల ఉంది:

ఇంటింటి సర్వే లాస్ట్ డేట్ ఆగస్టు 3 దాకా ఉండగా ఎంచక్కా మీ డీటెయిల్స్ ఇచ్చుకోవచ్చు... ముసాయిదా జాబితా విడుదల ఆగస్టు 10న స్టేట్ వైడ్‌గా అఫీషియల్‌గా బయటపెడతారు. కొత్త ఓట్లు, మార్పుల కోసం గడువు ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు నెల రోజుల సమయం ఉంది. అభ్యంతరాల క్లియరెన్స్ మీరు పెట్టిన అభ్యంతరాలు, నోటీసుల పంచాయితీని ఆగస్టు 10 నుండి అక్టోబర్ 8 లోపు అధికారులు సాల్వ్ చేయాలి. ఇగ పక్కా ఫైనల్ లిస్ట్ అన్ని ముచ్చట్లు ముగిసినంక, అక్టోబర్ 12న అఫీషియల్ ఫైనల్ ఓటర్ల జాబితా మార్కెట్లోకి వస్తుంది. కాబట్టి దోస్త్.. ఇంకా మీ ఓటు కార్డు ముచ్చట తేలకపోతే జర జల్దీ చూస్కోరి. ఆఫీసర్లు ఇంటికి వస్తే కరెక్ట్ డీటెయిల్స్ చెప్పి లిస్టులో పేరు పక్కా చేస్కోరి!



## అంబర్‌పేట్ పూజారులకు కాలేరు అన్న 'గరం గరం' గిఫ్ట్..

### క్యాంపు ఆఫీస్‌ల మస్తు ఖుషీ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 15:** మన అంబర్‌పేట నియోజకవర్గంలో గుడులల్ల పొద్దుగాలంటే లేచి ధూపదీప నైవేద్యాలు పెట్టే తోపు పూజారుల కోసం మన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్న మళ్లీ తన దిల్ దార్ తనాన్ని చూపెట్టిండు. ప్రతి నెల లాగనే ఈ నెల కూడా బుధవారం నాడు గోల్నాక క్యాంపు ఆఫీస్‌ల ఒక 10 మంది పేద పూజారులను పిలిపించిండు. "తీసుకోండి స్వామి.. చాయ్ పానీకి" అంటూ ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున.. మొత్తం 50 వేల నోట్ల కట్టలను చేతిల పెట్టిండు. దెబ్బకు పూజారుల ముఖాలల్ల నవ్వులొచ్చేసింది. అన్న చేసిన ఈ మంచి పనికి ఖుషీ అయిపోయిన పూజారులు.. గిట్లనే మా కాలేరు అన్న కిరాక్ ఉండాలని వేద మంత్రాలు చదువుతూ గట్టిగా ఆశీర్వాదం ఇచ్చిండ్రు!




## ఓటర్ లిస్టు పంచాయితీపై సీఈవోకి బీజేపీ కంప్లైంట్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 15:** తెలంగాణలో జరుగుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' మస్తు ఖరాబ్ అయిందని, అర్హులైన వారి పేర్లు లేపేస్తున్నారని ఇయ్యాల రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి రచ్చ చేశారు. మర్రి శశిధర్ రెడ్డి, వేముల అశోక్, ఎడెల్లి అజయ్ కుమార్ గ్యాంగ్ సీఈవోకి ఒక పెద్ద రిపోర్టే ఇచ్చింది. అస్సలు లఫడాలు ఇవేనట..కరీంనగర్‌లో ఒక్కకాడినే 7000 మంది ఓట్లు తీసేసి, హౌస్ నంబర్లు మార్చేశారు. జల్పల్లి, పహాడీ షరీఫ్‌లో 500 ఓటర్ ఐడీలు తిన్నగా చెత్తకుప్పలు పడ్డాయి. బీఎల్వోలకు సీన్ లేక, ఇంటింటికి పోకుండా ఒకే చోట కూర్చొని తూతూమంత్రంగా పని కానిచ్చేస్తున్నారు. సర్ లాస్ట్ డేట్‌ను ఇంకో నెల రోజులు పొడిగించాలి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌కు బయటి రాష్ట్రాల అధికారులను పెట్టాలి. వోటర్ లిస్టులో ఉన్న దొంగ విదేశీయులపై సీఈవో , ఇంటెలిజెన్స్ తో అర్జెంట్‌గా మీటింగ్ పెట్టాలి. ఈ లఫడాలపై ఇండిపెండెంట్ ఎంక్వైరీ జరిపి, పారదర్శకంగా ఓట్ల పండుగ చేయాలని డిమాండ్ చేశారు.

## గత సర్కార్‌ది ఫుల్ నెగ్లిజెన్స్..

### రేవంత్ స్పీచ్‌తో మారింది ఎడ్యుకేషన్ సీన్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జులై 15:** వనపర్తి జిల్లా కొత్తకోటల గర్ల్స్ హైస్కూల్ ఓపెన్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, పాత సర్కార్‌పై మస్తు ఫైర్ అయ్యారు. పోయనోళ్లు సర్కారు బడులను గాలికొదిలేస్తే, పిల్లలంతా ప్రైవేట్ బడుల బాట పట్టారని.. తాము వచ్చాక టీచర్ల లఫడాలన్నీ క్లియర్ చేసి బడులకు కొత్త కళ తెచ్చామన్నారు. గతంలో పెద్ద పెద్ద ఆఫీసర్లే స్టడీ టూర్లకు పోయేటోళ్లని, కానీ తమ గవర్నమెంట్ టీచర్లను ఏకంగా సింగపూర్, సౌత్ కొరియా లాంటి దేశాలకు పంపించి ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. మన ఎడ్యుకేషన్ స్కీములతో దేశంలోనే తెలంగాణ 'పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్'ల 18వ ప్లేస్‌కి జంప్ కొట్టిందని హ్యాపీగా చెప్పారు. రూ. 1000 కోట్లతో దాదాపు 27.50 లక్షల మందికి ఆగస్టు 15 లోపు 9



వస్తువులుండే 'ఎడ్యుకేషన్ కిట్' తిన్నగ ఇస్తము, ఒక్కో స్టూడెంట్ చదువు కోసం ప్రభుత్వం ఏటా. 1.8 లక్షలు ఖర్చు పెడుతుందని లెక్కలు చెప్పారు. పాలమూరుతో తనకు పాత దోస్తీ ఉందని గుర్తుచేసుకున్నారు సీఎం రేవంత్.

## బతుకమ్మకుంటల ఓట్ల రచ్చ..

### హెల్ప్‌డెస్క్‌ను ఇన్‌స్పెక్ట్ చేసిన మోర శ్రీరాములు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 15:** బాగ్ అంబర్‌పేట్ డివిజన్ బతుకమ్మకుంటల ఇయ్యాల బీఆర్ఎస్ పార్టీ పెట్టిన 'సర్' హెల్ప్‌డెస్క్' ప్రోగ్రామ్ ఫుల్ జోష్‌గా నడిచింది. ఓటర్ లిస్టులో పేర్ల చెకింగ్, మార్పుల ముచ్చట్లను చూసేందుకు పెట్టిన ఈ డెస్క్‌ను సీనియర్ లీడర్ మోర శ్రీరాములు ముదిరాజ్ పర్సనల్‌గా పోయి ఇన్‌స్పెక్ట్ చేసిండు. జనాలకు



ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓట్ల రివిజన్ పనులు తిన్నగ నడవాలని ఈ సందర్భంగా ఆయన లీడర్లకు చెప్పిండు. ఈ కార్యక్రమంలో కాసం శ్రీహరి, కోట్ల సంతోష్, ట్యూషన్ శేఖర్, ఎం. ప్రవీణ్‌కుమార్‌లతో పాటు బీఆర్ఎస్ గ్యాంగ్ అంతా హాజరై హడావుడి చేసిన్రు...



## కులగణనల గందరగోళం వద్దు..

### ప్రతి కులానికి 'యూనిక్ కోడ్' ముద్దు

### ఢిల్లీ బీసీ జేఏసీ రచ్చ!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జులై 15:** దేశవ్యాప్తంగా జరిగే కులగణనల ఏ కులానికి ఆ కులం సపరేట్‌గా ఒక 'యూనిక్ నేషనల్ కాస్ట్ కోడ్' పెట్టాలని బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ గుజ్జ సత్యం కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేకు గట్టిగ మొరపెట్టుకున్నారు. ఢిల్లీల కేంద్ర మంత్రిని కలిసి లీడర్లంతా కలిసి ఒక పెద్ద రిపోర్టే ఇచ్చారు. ఒక్కో స్టేట్‌లో ఒక్కో కులానికి పేర్లు, స్పెల్ లఫడాలు ఉన్నాయని, అందుకే ఒకటే 'జాతీయ గుర్తింపు' ఇస్తే పక్కా లెక్కలు తేలుతుందని చెప్పారు. డూప్లికెట్ నమోదు, అయోమయం ఉండదన్నారు. కులగణన లెక్కలతోనే భవిష్యత్తుల స్కీములు, రిజర్వేషన్లు, బడ్జెట్ నిధులు డిసైడ్ అవుతాయి, అందుకే ఈ పనంతా స్పష్టంగా జరగాలి. దానితో పాటు సెంట్రల్ జాబ్స్‌లో బీసీ రిజర్వేషన్లు, బ్యాక్‌లాగ్ పోస్టులు, స్టూడెంట్‌లకు డెడ్‌షిప్‌ల ముచ్చట కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ 'యూనిక్ కోడ్' ప్రపోజల్‌కు కేంద్ర మంత్రి అథవాలే కూడా ఇంప్రెస్ అయి, సానుకూలంగా రెస్పాండ్ అయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ గుజ్జ సత్యం, చామకూర రాజు, కేవీ గౌడ్, బొమ్మ రఘురాం, అశోక్ గంగపుత్ర లాంటి బీసీ గ్యాంగ్ అంతా హాజరై హడావుడి చేసింది.

## జైస్వాల్ గార్డెన్‌లో ఓట్ల హడావుడి

### బీఎల్‌ఓల చేతికి చింతల శ్రీనివాస్ ఎన్యూమరేషన్ పేపర్లు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 15:** గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ కాలనీ కమ్యూనిటీ హాల్ల ఇయ్యాల ఓట్ల పంచాయితీ ముచ్చట నడిచింది. సీనియర్ బీజేపీ లీడర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్ తన ఫ్యామిలీ మెంబర్స్ డిటెయిల్స్ ఉన్న ఎన్యుమరేషన్ ఫారాలను తిన్నగ బీఎల్వోలు శివాని, విజయల చేతికి ఇచ్చిండు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ టైంలో ఓటర్ లిస్టులో ఎలాంటి లఫడాలు లేకుండా, తమ ఓట్లు పక్కగా ఉండేటట్టు చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కాలనీ జెనాల్ని కోరిండు.





## పోక్సో కేసులపై పవన్ కళ్యాణ్ లెటర్ వార్..

### రేవంత్ రెడ్డికి ఏపీ డెప్యూటీ సీఎం అర్జెంట్ రిక్వెస్ట్ !

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 15:** ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన బాస్ పవన్ కళ్యాణ్ మన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఒక పక్క లెటర్ రాశారు. పోక్సో చట్టాన్ని గట్టిగా లాగడం, లేదంటే ఆగవని ఆయన ఆందోళన పడ్డారు. పోక్సో కేసు ఇన్‌వెస్టిగేషన్‌కు ఒక పక్కా టైం లిమిట్ పెట్టాలని, బాధితులకు ఫుల్ ప్రొటెక్షన్ ఇస్తూ సాక్ష్యాలు మాయం కాకుండా గట్టి బందోబస్తును తీసుకుంటుంది. ఈ కేసులకు టాప్ ప్రియారిటీ గుర్తు సుప్రీంకోర్టు కూడా గట్టిగా చెప్పిందని చెప్పబడింది. రీసెంట్‌గా జరిగిన షాబాద్ హత్యల ఇన్సిడెంట్‌ను పవన్ కళ్యాణ్ లెటర్‌లో ప్రస్తావించారు. ఆల్రెడీ పోక్సో కేసు ఉన్నా నిందితుడికి బెయిల్ దొరకడం, బాధితులను కాపాడకపోవడం పక్కా పోలీసుల వైఫల్యమేనని. ఇప్పటికైనా పోలీసులు జాగ్రత్తగా ఉండి ఇలాంటి తప్పులు జరగకుండా చూడాలని కొన్ని సలహాలు ఇచ్చారు.

## ఫ్యూచర్ సిటీల అమెజాన్ రచ్చ..

### ట్రిలియన్ డాలర్ల టార్గెట్‌తో రేవంత్ రెడ్డి స్కెచ్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 15:** మన 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని దునియాలోనే నెంబర్ వన్ సిటీగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా ఫిక్స్ అయ్యిండు. ఇక్కడ అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసిన సీఎం.. కంపెనీ పెద్దలు అనురాగ్, విక్రమ్‌లకు థ్యాంక్స్ చెబుతూ ఫుల్ జోష్‌లో మాట్లాడారు. మన దగ్గరికి వచ్చే కంపెనీలకు 'సింగిల్ విండో'లోనే పర్మిషన్లు ఇచ్చి, మస్తు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని.. పెట్టుబడులపై ప్రతినెలా పర్సనల్‌గా రివ్యూ చేస్తున్నట్లు




చెప్పిండు. 2034 కల్లా ఒక ట్రిలియన్, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి రీచ్ అవ్వడమే మన టార్గెట్ అన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలని, దీనికోసం ISB, నల్సార్ లాంటి పెద్ద పెద్ద సంస్థలతో కలిసి పని చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్ వివరించిండు.

NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# స్వల్ప లాభాల్లో స్థిరపడ్డ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఒడుదొడుకుల మధ్య స్వల్ప లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సేవల రంగ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. మెటల్, ఐటీ, రియాల్టీ రంగాల షేర్లలో నష్టాలు కనిపించాయి.బీఎస్ఈ సెన్సెక్స్ 130.49 పాయింట్లు పెరిగి 77,185.43 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 26.45 పాయింట్లు లాభపడి 24,074.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ-50 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభాల్లో ముగిశాయి. హిందాల్కో, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఎల్అండ్‌టీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టపోయాయి.రంగాల వారీగా చూస్తే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ దాదాపు 1 శాతం పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు నిఫ్టీ మెటల్ సూచీ 1 శాతానికి పైగా పడిపోయి అత్యధిక నష్టాలు నమోదు చేసింది. ఐటీ, రియాల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లు కూడా ఒత్తిడిలో కొనసాగాయి. అయితే ఫార్మా రంగం వరుసగా రెండో రోజు లాభపడగా, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ గత రెండు సెషన్ల నష్టాల నుంచి కోలుకుంది.





## ఢిల్లీకి బయల్దేరిన కేటీఆర్..
# కుమారస్వామితో కీలక భేటీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 15:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని బృందం ఢిల్లీకి బయలుదేరింది. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని ఈ బృందం కలిసి ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని కోరనుంది. ఈ మేరకు కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేయనున్నారు. బృందంలో కేటీఆర్‌తో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జోగు రామన్న, ఖానాపూర్ ఇంచార్జి జాన్సన్ నాయక్, సీసీఐ సాధన సమితి నాయకులు ఉన్నారు. కుమారస్వామితో భేటీ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడనున్నారు. తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం




సహకరించాలని బీఆర్ఎస్ నేతలు కోరుతున్నారు. ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని బీఆర్ఎస్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. కేటీఆర్ ఢిల్లీ పర్యటన రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమల పునరుద్ధరణకు కీలకమవుతుందని బీఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారు.

# ట్రంప్ సంచలన ప్రకటన.. హార్ముజ్ కార్గో ఫీజు రద్దు..

### ఇరాన్ నౌకలపై దిగ్బంధం అమలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 15:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే వాణిజ్య నౌకలపై ప్రతిపాదించిన 20 శాతం కార్గో ఫీజును వెనక్కి తీసుకున్నారు. దానికి బదులుగా గల్ఫ్ దేశాలతో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంటామని ప్రకటించారు. అదే సమయంలో ఇరాన్‌కు సంబంధించిన నౌకలపై పూర్తి దిగ్బంధం అమలు చేస్తామని సంచలన ప్రకటన చేశారు.ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హార్ముజ్ జలసంధి భద్రత కోసం అమెరికా చేస్తున్న ఖర్చును భర్తీ చేయాలనే ఉద్దేశంతో కార్గోపై 20 శాతం



రీయింబర్స్‌మెంట్ ఫీజు విధించాలని ట్రంప్ గతంలో ప్రతిపాదించారు. అయితే ఈ నిర్ణయం ప్రపంచ షిప్పింగ్ పరిశ్రమలో ఆందోళనకు దారితీసింది. రవాణా వ్యయాలు, చమురు ధరలు, అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్న విమర్శలు వెల్లువెత్తాయి.తాజాగా సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ చేసిన పోస్టులో మధ్యప్రాచ్య దేశాల నాయకులతో అత్యంత ఫలప్రదమైన చర్చలు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

"మధ్యప్రాచ్య నాయకత్వంతో జరిగిన విజయవంతమైన చర్చల ఆధారంగా అమెరికా రీయింబర్స్‌మెంట్ ఫీజును రద్దు చేస్తున్నాను. దాని స్థానంలో గల్ఫ్ దేశాలు అమెరికాలో భారీ పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలు చేస్తాయి." అని ట్రంప్ పేర్కొన్నారు.

# ఈనెలలోనే 50 నామినేటెడ్ పోస్టుల భర్తీ..

### - మహేశ్ గౌడ్ కీలక ప్రకటన

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 15: ఈ నెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఇయ్యాల (బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం



తీసుకోలేదని చెప్పారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు.



# ముద్రగడ పాడె మోసిన జగన్..

### ముద్రగడ కుటుంబ సభ్యులను ఓదార్పు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 15:** మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం భౌతిక కాయానికి వైసీపీ అధినేత జగన్ నివాళులర్పించారు. ముద్రగడ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన జగన్, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముద్రగడ పార్థివ దేహానికి రాజకీయ ప్రముఖులు, ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పిస్తున్నారు. కాసేపటి క్రితం ముద్రగడ అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ పాడెను జగన్, వైసీపీ కీలక నేత బొత్స సత్యనారాయణ మోశారు.

# నకిలీ నంబర్ ప్లేట్లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ ఫోకస్


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 15:** నకిలీ వాహన నంబర్ ప్లేట్లపై హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత వారం రోజుల వ్యవధిలో నకిలీ నంబర్ ప్లేట్లు ఉపయోగించిన వారిపై ఐదు క్రిమినల్ కేసులను పోలీసులు నమోదు చేశారు. జూబ్లీహిల్స్, మలక్‌పేట్, బేగంబజార్, అబిడ్స్, కాచిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కేసులు నమోదయ్యాయి. ఈ ప్రత్యేక తనిఖీల్లో పలు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. నకిలీ నంబర్ ప్లేట్లపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా పోలీసులు వెల్లడించారు.ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసుతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనాలపై తప్పనిసరిగా



హెచ్ఎస్ఆర్‌పీ ఉండాలని వారు స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలను మరింత కఠినతరం చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు పోలీసులు స్పష్టం చేశారు.

## కేతన్ హత్య కేసులో బిగ్ ట్విస్ట్..
# చేతులెత్తేసిన పోలీసులు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 15:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పూణె యువ వ్యాపారి కేతన్ అగర్వాల్ హత్య కేసు ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. ఈ కేసు వెలుగులోకి వచ్చిన దగ్గర నుంచి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. కానీ కీలకమైన ఆధారాలను మాత్రం ఇప్పటి వరకు సేకరించలేనట్లుగా తెలుస్తోంది. గతేడాది హనీమూన్ మర్డర్ కేసులో ప్రధాన నిందితురాలు సోనమ్ రఘువంశీ బెయిల్‌పై దర్జాగా తిరుగుతోంది. సరైన ఆధారాలు సమర్పించకపోవడంతో న్యాయస్థానం బెయిల్ ఇచ్చింది. ఇప్పుడు కేతన్ అగర్వాల్ కేసు కూడా అదే మాదిరిగా అయ్యేటట్లు కనిపిస్తోంది. నిందితులు సియా గోయల్, చేతన్ చౌదరిని దోషులుగా తేల్చేందుకు సరైన ఆధారాలు దొరకలేదని వార్తలు వస్తున్నాయి. దీంతో ఈ కేసు కూడా హనీమూన్ కేసులా అయ్యేటట్టు కనిపిస్తోంది.జూన్ 18న పూణెలోని పురాతన కొండపై నుంచి కాబోయే భర్త కేతన్ అగర్వాల్‌ను సియా గోయల్ తన ప్రియుడు చేతన్‌తో కలిసి చంపేసింది. ఈ హత్య దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే ఈ కేసులో పోలీసులకు ఎలాంటి ప్రత్యక్ష



సాక్షులు దొరకలేదు. అలాగే ఆధారాలు కూడా లభించలేదు. దీంతో ఈ కేసు బలహీనంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కేసులో ప్రఖ్యాత న్యాయవాది ఉజ్జ్వల్ నికమ్ కేతన్ తరఫున వాదించనున్నారు. పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేసిన తర్వాతే ఆయన తన వాదనను ప్రారంభించనున్నారు.

# సీఎం విజయ్ కీలక ప్రతిపాదన..

### ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 15:** సీఎం విజయ్‌కి కేంద్ర ప్రభుత్వంతో సంబంధాలు రోజురోజుకు మెరుగవుతున్నాయి. తాజాగా తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ ఎం.సాయి కుమార్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన సర్వీసును మరో 6 నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల మంత్రిత్వ శాఖ ఇవాళ సాయంత్రం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, 1990 బ్యాచ్‌కు చెందిన తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎం.సాయి కుమార్ ప్రస్తుత పదవీకాలాన్ని పొడిగించాల్సిందిగా తమిళనాడు ప్రభుత్వం జూన్ 3న కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం, ఏఐఎస్ నిబంధనల మేరకు సాయికుమార్ పదవీ కాలం పొడిగింపునకు ఆమోదం తెలిపింది. తాజా ఉత్తర్వుల ప్రకారం.. ఆయన 2026 సెప్టెంబర్ 1 నుంచి 2027 ఫిబ్రవరి 28 వరకు మరో 6 నెలల పాటు తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగనున్నారు.




# అమెరికాలో 'డేలైట్ సేవింగ్ టైమ్'కు ఎండ్ కార్డు.. ఇక ఏడాదంతా ఒకే సమయం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 15:** అమెరికాలో దశాబ్దాలుగా కొనసాగుతున్న 'డేలైట్ సేవింగ్ టైమ్'కు ఎండ్ కార్డ్ పడనుంది. అంటే అమెరికాలో ఏడాదికి రెండుసార్లు గడియారాల్లో సమయాన్ని మార్చే విధానానికి స్వస్తి పలికి, ఏడాదంతా ఒకే సమయం ఉండేలా ఆ దేశ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం రూపొందించిన 'సన్‌షైన్ ప్రొటెక్షన్ యాక్ట్' బిల్లుకు ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. తాము రెండోసారి అధికారంలోకి వస్తే ఈ గడియారాల మార్పుల తిప్పల నుంచి ప్రజలకు విముక్తి కలిగిస్తామని ఎన్నికల సమయంలో ట్రంప్ ఇచ్చిన హామీ మేరకు ఈ బిల్లుపై సంతకం చేయడానికి ఏర్పాట్లు సిద్ధం అయ్యాయి.ప్రస్తుత నిబంధనల ప్రకారం.. అమెరికాలో పగటి వెలుతురును ఎక్కువగా వాడుకోవడానికి, విద్యుత్ ఆదా కోసం వేసవిలో గడియారాలను ఒక గంట ముందుకు, శీతాకాలంలో మళ్లీ ఒక గంట వెనక్కి



జరుపుతుంటారు. ఈ కొత్త చట్టంతో ఇకపై అమెరికన్లు ఏడాదికి రెండుసార్లు గడియారాలను మార్చుకోవాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం మార్చి-నవంబర్ మధ్య పాటించే సమయమే అమెరికాకు శాశ్వత ప్రామాణిక సమయంగా మారుతుంది.

# 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి: రామచందర్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 15:** వరంగల్ ఎయిర్‌పోర్టును 2028 నాటికి పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఆ క్రెడిట్ తీసుకునేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. "2011లో రైట్స్ కంపెనీ దేశంలో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు సాధ్యాసాధ్యాలపై చేసిన అధ్యయనంలో వరంగల్, కడప పేర్లు ఉన్నాయి. మోదీ ప్రభుత్వం వచ్చాక ఉడాన్ స్కీంతో ఎయిర్ పోర్టుల పెంపునకు శ్రీకారం చుట్టింది. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులకు ఆమోదం తెలిపింది. అందులో వరంగల్ కూడా ఉంది. భూసేకరణ పూర్తికాకపోవడం వల్లే ఎయిర్ పోర్టు నిర్మాణం ఇంత ఆలస్యమైంది. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు వస్తోందంటే



దానికి కారణం మోదీ. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు రాబోతోంది"అని రామచందర్‌రావు చెప్పారు.



# అమల్లోకి భారత్-యూకే ట్రేడ్ డీల్..

### ఏవి చౌకగా దొరుకుతాయి..
### ఏ రంగాలకు అధిక లాభమంటే..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 15:** భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మధ్య ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ) ఇవాల్టి నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఒప్పందంతో ప్రపంచంలోని అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటైన యూకేలో భారత ఎగుమతిదారులకు అపారమైన అవకాశాలు లభించనున్నాయి. అదే సమయంలో పలు ప్రీమియం బ్రిటిష్ ఉత్పత్తులు భారత కొనుగోలుదారులకు తక్కువ ధరలకే అందుబాటులోకి రానున్నాయి. ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య పెట్టుబడి సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగ కల్పనను ప్రోత్సహించి, భారత తయారీ, సేవా రంగాలకు కొత్త ఊపునిస్తుందని వాణిజ్య నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ఈ ఒప్పందంలో సింహభాగం ప్రయోజనం భారత ఎగుమతిదారులకే దక్కనుంది. యూకేకు భారత్ చేసే ఎగుమతుల్లో దాదాపు 99 శాతం వస్తువులపై ఇకపై సుంకాలు ఉండవు. అంటే.. ఇప్పటివరకు బ్రిటన్‌లో దిగుమతి సుంకాలతో సతమతమైన వేలాది భారత ఉత్పత్తులు ఇకపై సుంకాలు లేని ప్రవేశంతో యూరోప్, చైనా వంటి దేశాల ఉత్పత్తులకు గట్టి పోటీ ఇవ్వనున్నాయి. ముఖ్యంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కార్మిక-ఆధారిత రంగాలకు ఈ ఒప్పందం ఒక వరంలా మారనుంది.

# తుంగతుర్తి అంశంలో జోక్యం చేసుకోను: మంత్రి కోమటిరెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 15:** తుంగతుర్తిలో నెలకొన్న వివాదాన్ని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చూసుకుంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ విషయంలో తాను జోక్యం చేసుకోబోనని స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని కోమటిరెడ్డి నివాసంలో ఆయనతో జగ్గారెడ్డి భేటీ అయ్యారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవుల విషయంలో నెలకొన్న వివాదంపై చర్చించారు. కోమటిరెడ్డితో భేటీ అనంతరం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. తుంగతుర్తి అంశంలో కలగజేసుకునేందుకు కోమటిరెడ్డి ఆసక్తి చూపించడం లేదన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావాలంటే వరుసగా మూడేళ్లు పార్టీ కార్యకర్తగా కొనసాగాలనే



ఏఐసీసీ నిబంధన ఉందన్నారు. తుంగతుర్తిలో మూడు, నాలుగు మండలాల్లో ఆ నిబంధనల ప్రకారం నియామకాలు జరగలేదన్నారు. ఈ వ్యవహారంపై ఈనెల 20లోపు నివేదిక ఇస్తానని తెలిపారు.




# దేశ చరిత్రలో మరో కీలక ఘట్టం..

### తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించనున్న మోడీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 15:** భారతీయ రైల్వే చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. దేశంలోనే తొలి హైడ్రోజన్ ఇంధనంతో నడిచే రైలు త్వరలో హర్యానా నుంచి పట్టాలెక్కనుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని మోడీ సోషల్ మీడియాలో పంచుకున్నారు.



పర్యావరణహిత, కాలుష్యరహిత రవాణా వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా భారతీయ రైల్వే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును అమలు చేస్తోంది. ఈ హైడ్రోజన్ రైలు పూర్తిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది. డీజిల్‌కు బదులుగా హైడ్రోజన్‌ను ఇంధనంగా వినియోగించడం వల్ల కార్బన్ ఉద్గారాలు దాదాపు ఉండవు. దీంతో గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ రైలు దోహదపడనుంది.జూలై 17న ప్రధాని మోడీ చేతుల మీదుగా ఈ రైలు ప్రారంభం కానుంది. హర్యానాలోని జింద్--సోనిపట్ రైల్వే మార్గంలో ఈ హైడ్రోజన్ రైలును ప్రయోగాత్మకంగా నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. విజయవంతమైతే దేశంలోని ఇతర రూట్లలో కూడా ఇలాంటి హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్ ● చూసి ముర్వాలే
బుధవారం, జులై 15, 2026


## పెళ్లికి పోవాల్నా.. జేబుల పైసలుండాలె..ఎందుకంటే ..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 15:** మనకాడ పెళ్లిళ్లకు పోతే ఇష్టమున్నంత చదివింపులు ఇస్తాం కానీ, దక్షిణ కొరియా లో మాత్రం కథ వేరేలా ఉంది భయ్యా.. అక్కడ పెళ్లికి పోయి దావత్ తినాలంటే కచ్చితంగా జేబుల పైసలుండాల్సిందే. దూరం చుట్టమైతే 3,000 ఆన్‌లైన్ కొట్టాలె.. పెళ్లికి పోకుండా ఊరికే విష్ చేయాలన్నా 50,000 కొరియన్ వోన్లు (మన కరెన్సీలో దాదాపు 3,000) ఆన్‌లైన్ పంపాలె.

దావత్ కావాలంటే 6,000 ఇయ్యాలె.. ఒకవేళ పెళ్లికి పోయి గట్టిగా తిని వద్దామనుకుంటే.. కనీసం 1,00,000 వోన్లు (దాదాపు 6,000) చదివీయాలె...ఒకవేళ గిఫ్ట్ రావడం మర్చిపోతే టెన్షన్ పడొద్దు, పెళ్లి హాల్‌లోనే ఏటీఎం మిషన్లు పెడతారు. అక్కడ పైసలు డ్రా చేసి తెల్ల కవర్‌ల పెట్టి పేరు రాయలె... పైసలు లెక్కిస్తేనే బువ్వ కూపన్.. కౌంటర్ల మనం ఇచ్చిన కవరును ఓపెన్ చేసి లెక్కపెడతారు. వాళ్లు అడిగినంత పైసలు ఉంటేనే భోజనం కూపన్ ఇస్తారు. లేదంటే పెళ్లి చూసి



పస్తులుండాల్సిందే..పెళ్లి చేసుకునేటోళ్లకు తిండి ఖర్చులు భారం కాకుండా ఉండటానికే ఈ రూల్ అంట. ఈ వింత పెళ్లి ముచ్చట్ల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది.



## ఎద అందాలతో.. సెగలు పుట్టిస్తూ ప్రియాంకను చూస్తే ఫ్లాటే!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 15:** ప్రియాంక జవాల్కర్ ఎద అందాలతో సెగలు పుట్టిస్తున్న ఫొటోలను నెట్టింట షేర్ చేశారు. మోడ్రన్ డ్రెస్‌లో ఉన్న ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కుర్రాళ్లు ఆమె అందానికి ఫ్లాట్ అవుతున్నారు.

## నెట్టింట దిశా పటానీ అందాలు



### ఆ ఫొటోలు ఏంది బై ...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 15:** గార్జియస్ బ్యూటీ దిశా పటానీ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాని హీటెక్కిస్తూ ఉంటుంది. రెగ్యులర్ గా తన ఫోటోలు, వీడియోలతో రచ్చ చేస్తుంది. గ్లామర్ ఒలకబోస్తూ నెటిజన్లను ఆకర్షిస్తుంది. తాజాగా అమ్మడు వయ్యారాలు పోతూ వివిధ భంగిమల్లో ఫోటో షూట్ నిర్వహించింది. ఆ పిక్స్ తన ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. ఇందులో ఆమె అందాలతో కొత్త ఫోటోలు వైరల్ అవుతున్నాయి.




## రుహాని శర్మ అందాల విందు.. బ్యూటీ నెక్ట్స్ లెవల్ ఫోటోలు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 15:** చి. ల. సౌ.' బ్యూటీ రుహాని శర్మ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటారు. ప్రస్తుతం వెకేషన్ లో ఎంజాయ్ చేస్తున్న ఈ బ్యూటీ.. తాజాగా ఇన్స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోలను పంచుకున్నారు. ఈ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ప్రభాస్ దగ్గర తీసుకోవడానికి అదొక్కటి తప్ప ఇంకేం లేదు: పూజా హెగ్డే

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 15:** టాలీవుడ్ స్టార్ హీరోయిన్, బుట్టబొమ్మ పూజా హెగ్డే ఓ ఇంటర్వ్యూలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్‌లో రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో వచ్చిన పీరియాడిక్ రొమాంటిక్ డ్రామా 'రాధేశ్యామ్'. 2022లో భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం సాధించలేక డిజాస్టర్‌గా నిలిచింది. అయితే, సినిమా ఫలితం ఎలా ఉన్నా.. ఆ షూటింగ్ సమయంలో తనకు మిగిలిన తీపి జ్ఞాపకాలను పూజా హెగ్డే తాజాగా గుర్తు చేసుకున్నారు. షూటింగ్ రోజుల్లో ప్రభాస్ సెట్స్‌లో చూపించే ఆతిథ్యం, ఆయన పెట్టే భోజనం గురించి ఆమె మాట్లాడారు. "నాకు తెలిసి 'రాధేశ్యామ్' షూటింగ్ సమయం నుండి నాకు ప్రధానంగా గుర్తుండిపోయేది కేవలం భోజనం మాత్రమే. ప్రభాస్ రోజు నాకు ఎంతో రుచికరమైన వంటకాలతో పంపించే క్యారేజ్ డబ్బాలను నేను అస్సలు మర్చిపోలేను" అని చెప్పారు.





## అమీర్‌ఖాన్ పెళ్లి చెల్లదు.. ముస్లిమ్ మతగురువు ఫత్వా జారీ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 15:** బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఇటీవలే తన దీర్ఘకాల భాగస్వామి గౌరీ స్ప్రాట్‌ను రిజిస్టర్డ్ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ మతాంతర వివాహం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక ముస్లిం మత గురువు అమీర్ ఖాన్‌పై ఫత్వా జారీ చేసినట్లు జాతీయ మీడియాలు తమ కథనాల్లో పేర్కొంటున్నాయి.

మతపరమైన నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో ఈ వివాహాన్ని వ్యతిరేకిస్తూ మత పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేయడం ఇప్పుడు పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. ప్రముఖ జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా షాహీ చీఫ్ ముఫ్తీ మౌలానా ఇబ్రహీం హుస్సేన్ ఈ వివాహంపై స్పందించారు. గౌరీ స్ప్రాట్ ముస్లిం కానందున.. షరియా చట్టాల ప్రకారం అమీర్ ఖాన్ చేసుకున్న ఈ మూడవ వివాహం చెల్లదని అభిప్రాయపడ్డారు.

దీనికి సంబంధించి ఆ మత గురువు మాట్లాడిన ఒక వీడియో కూడా ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ.. ఒక ముస్లిం పురుషుడు ముస్లిమేతర స్త్రీని వివాహం చేసుకోవడం ఇస్లామిక్ చట్టాల ప్రకారం నిషిద్ధమని పేర్కొన్నారు.



## మొగుడిని లేపేసి.. ముక్కలు చేసి.. అడవిల పడేసిన పెళ్లాం..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 15:** మహారాష్ట్రలోని నవీ ముంబైల ఒక కిరాతకమైన ముచ్చట బయటపడ్డది. మొగుడి అడ్డు తొలగించుకోవాలని ఓ భార్య, ఆమె ప్రియుడు చేసిన దారుణం ఇప్పుడు చూడు.

ఐరోలికి చెందిన బలిరామ్ (50), సునీత (40) మొగుడు పెళ్లాలు. వీళ్లకు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే సునీతకు రాహుల్ అనే ఆటో డ్రైవర్‌తో లవ్ ఎఫైర్ నడుస్తోంది.వీళ్ల అక్రమ సంబంధాన్ని బలిరాం గట్టిగా నిలదీశాడు. దీంతో కక్ష పెంచుకున్న సునీత, ఆమె ప్రియుడు కలిసి పోయినేడు (2025) ఆగస్టు పిల్లలను చుట్టాల ఇంటికి పంపించి, రాత్రి నిద్రపోతున్న బలిరామ్‌ను గొంతు కోసి చంపేసింద్రు. చంపినంక శవాన్ని మూడు ముక్కలు చేసి, తలను వేరు చేసింద్రు. ఆ ముక్కలను సంచుల వూడ్చి, రాహుల్ ఆటోలోనే నవీ ముంబై శివారులలోని అడవి తీసుకపోయి జాగాల్లో పారేసింద్రు.

మొగుడు ఎటో వెళ్లిపోయాడని అందరినీ నమ్మించి, సునీత తన ప్రియుడితో కలిసి వేరే కాపురం పెట్టింది. అయితే బలిరామ్ తమ్ముడు కంప్లైంట్ ఇవ్వడంతో పోలీసులు ఎంట్రీ ఇచ్చింద్రు. వాళ్ల కాల్ రికార్డులు చెక్ చేసి, తమదైన స్టైల్ లో విచారించేసరికి అసలు పాపం పగిలిపోయింది. ప్రస్తుతం పోలీసులు జైలుకు పంపి, అడవిల అస్థిపంజరం ముక్కల కోసం వెతుకుతున్నారు.





## సీఎం సార్ బీరుకు రూ.10 ఎక్కువ తీసుకుంటున్నారు.. విజయ్‌కి మందుబాబు ఫిర్యాదు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 15:** అవినీతిపై ఫిర్యాదు చేయాలని చెప్పిన తమిళనాడు సీఎం విజయ్ పిలుపుమేరకు ఓ యువకుడు ఆసక్తిరంగా స్పందించాడు. ప్రభుత్వ వైన్ షాపులో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని యువకుడు ఆరోపించాడు. బీరుకు అసలు ధర రూ.160 అని కానీ కూలింగ్ చార్జీల పేరుతో రూ.10 అదనంగా వసూలు చేస్తూ రూ.170కి అమ్ముతున్నారని చెప్పాడు. యువకుడు వైన్ షాపు ముందే వీడియో రికార్డు చేయగా షాపులోని సిబ్బంది అతడిని హెచ్చరిస్తున్నట్టు కనిపిస్తోంది. అయినప్పటికీ అతడు బయపడకుండా వీడియో తీస్తున్నానని ఫేస్ బుక్ లో పెడతానని వారితో వాదించాడు. ప్రభుత్వం సంబంధిత వైన్ షాపు లైసెన్స్ రద్దు చేయాలని యువకుడు డిమాండ్ చేశాడు.అంతేకాకుండా వీడియోను సీఎం విజయ్ కి ట్యాగ్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్లు తమదైన స్టైల్ లో స్పందిస్తున్నారు. ఇది కూడా అవినీతియేనా.. తాగడం మానేయండి ఆరోగ్యాలు కూడా బాగుంటాయ్ అంటూ కొందరు సూచిస్తున్నారు. ఇక మరికొందరు మాత్రం ప్రభుత్వానికి ఎక్కువ ట్యాక్స్ కట్టేది తాగుబోతులేనని వారి సమస్యను కచ్చితంగా వెంటనే పరిష్కరించి ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి యువకుడు చేసిన వీడియో ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.

## బికినీలో సోషల్ మీడియాను హీటేక్కిస్తున్న బాలయ్య బ్యూటీ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 15:** బాలయ్య బ్యూటీ ప్రగ్య జైస్వాల్ నెట్టింట అందాల ఫొటో షూట్ తో సందడి చేస్తోంది. తాజాగా వైట్ స్టైలిష్ స్విమ్ సూట్‌లో ఈ ముగ్ధగుమ్మ గ్లామర్ షో సోషల్ మీడియాను హీటెక్కించింది.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396